W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-12-2025





## కొత్తగూడెం రైల్వేస్టేషన్లో నాటు బాంబుల కలకలం

- నాటు బాంబును కొరికిన కుక్క
- కుక్క అక్కడికక్కడే మృతి
- విచారణ చేపట్టిన పోలీసులు
- లి ఆందోళనకు గురైన ప్రయాణికులు

04

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రా చలం రోడ్ రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ఫారం పక్కన రైల్వే పట్టాలపై బుధవారం నాటు బాంబు పేలుడు ఘటన కలకలం రేపింది. ఈ బాంబును కొరికిన కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. పేలుడు సంఘటనతో రైల్వే ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

# రేవంత్ వ్యాఖ్యలపై.. భగ్గుమన్న బిజెపి

- నినాదాలతో హోరెత్తిన జడ్పీ సెంటర్
- కార్యకర్తలకు పోలీసులు మధ్య తోపులాట
- కార్యకర్తలు అరెస్టు, పోలీస్ స్టేషన్ తరలింపు
- సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- తెలంగాణను ముస్లిం దేశంగా మార్చేందుకు రేవంత్ యత్నం
- బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు

05





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవీ దేవతలపై, యావత్ హిందూ సమాజ మనోభావాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా నేతలు బుధవారం వీధుల్లోకి వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి అనుసరిస్తున్న అడ్డగోలు మైనారిటీ సంతుష్టికర రాజకీయాలు, హిందువులను పదేపదే అవమానిస్తున్న తీరుపై మండిపడిన బీజేపీ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఖమ్మం, మహా

# ప్రాణాలు తీసిన అతివేగం

- సత్తుపల్లి ఖమ్మం రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం
- ముగ్గురు యువకుల మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేపడుతున్న ఏ.సీ.పి వసుంధర

మితిమించిన కారు వేగం ముగ్గురు యువకుల ప్రాణం మింగేసింది. మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. స్నేహితులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ గ్రామం వైపు నుండి సత్తుపల్లి వస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగింది. బుధవారం ఉదయం సుమారు 5:00 గంటల సమయంలో టీజీ 04 ఏ 4744 టాటా ఆల్ట్రోజ్ కారు అతివేగంగా అంబేద్కర్ కాలనీ సమీపంలో డివైడర్ను ఢీ కొట్టింది.



06

## విలేఖరులు కావలెను

తెలుగు పత్రికారంగంలో.. వేగంగా దూసుకెళ్తున్న మహా పత్రికకు ఈ క్రింది కేంద్రాలలో విలేఖరులు కావలెను

ఖమ్మం జిల్లా నియామక కేంద్రాలు

| | | |
|---|---|---|
| కొణిజర్ల | వైరా | కల్లూరు |
| పెనుబల్లి | వేంసూరు | ఏన్కూరు |
| మధిర | కామేపల్లి | రఘునాథపాలెం |
| | ఖమ్మం అర్బన్ | |

ఎదుగుదలకు వేదిక – కొత్త ప్రతిభకు స్వాగతం
స్థానిక వార్తలపై ఆసక్తి - రిపోర్టింగ్ పట్ల ప్యాషన్
డిజిటల్/ప్రింట్ మీడియా అనుభవం ఉంటే ప్రాధాన్యం

9581805907, 9346923469
7436939999

## విలేకరులు కావలెను

తెలుగు పత్రికారంగంలో వేగంగా దూసుకెళ్తున్న 'మహా పత్రిక' ప్రతిష్ఠాత్మక రిపోర్టర్ (విలేఖరి) నియామకాలు - కింది కేంద్రాల కోసం విలేఖరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియామక కేంద్రాలు

| | | |
|---|---|---|
| పాల్వంచ | సుజాత నగర్ | చుంచుపల్లి |
| లక్ష్మీదేవి పల్లి | ఇల్లందు | గార్ల |
| బయ్యారం | మణుగూరు టౌన్ | మణుగూరు రూరల్ |
| అశ్వాపురం | గుండాల | భద్రాచలం |
| దుమ్ముగూడెం | చర్ల | చంద్రుగొండ |
| వాజేడు | ములకలపల్లి | నుగూరు వెంకటాపురం |

ఎదుగుదలకు వేదిక – కొత్త ప్రతిభకు స్వాగతం
స్థానిక వార్తలపై ఆసక్తి - రిపోర్టింగ్ పట్ల ప్యాషన్
డిజిటల్/ప్రింట్ మీడియా అనుభవం ఉంటే ప్రాధాన్యం

9581905907, 9346923469
7436939999

FOLLOW: @ANNTELUGU
4-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలి

**పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్**



**ఖమ్మం, మహా:** జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది య్నొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కిసాన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్, సరిహద్దు చెక్ పోస్టులు,రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %డ%అర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐలు రాజు, మురళి, రూరల్ డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి ఐదు సూత్రాలు

**పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ కె వి కృష్ణారావు**





**ఖమ్మం సిటీ, మహా:** టేకులపల్లి గురుకులంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు గరిడేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే 5 సుత్రాలు పాటించాలి . ఆ 5 సుత్రాలు సమతుల్య ఆహారం , ప్రశాంతమైన నిద్ర , శారీరక శ్రమ , పరిశుభ్రత , వినోదం . సమతుల్య ఆహారం అంటే విటమిన్లు , మినరల్స్ , పీచు పదార్థాలు , పిండి పదార్థాలు , మాంసం కృతులు , కొవ్వు పదార్థాలు సమపాళ్ళలో ఉండటం . పిల్లల ఎదుగుదలకు మూడు రకాల ఎలిమెంట్స్ అవసరం . ఐరన్ , క్యాల్షియం , జింకు . యాపిల్ గాని బెల్లం గాని ఖర్జూర పండ్లు , పాలకూర , మటన్ , బీట్రూట్ , మునగాకు , కిస్ మిస్ లు లాంటివి తీసుకుంటే ఐరన్ వస్తుంది . నువ్వులు , తమలపాకులు , రాగిజావ లాంటివి తీసుకుంటే క్యాల్షియం లభిస్తుంది . బూడిద గుమ్మడికాయ గింజలు , సన్ఫవర్ గింజలు , పల్లీలు తినడం వల్ల జింకు వస్తది . ఇటువంటి పదార్థాలు తీసుకోవడం వల్ల చాలా వరకు జబ్బులు రాకుండా ఉంటాయని అన్నారు . కావున పిల్లలకు రాగి జావను మజ్జిగలో గానీ బెల్లం వేసి తాపించాలి . నువ్వులు బెల్లం ఉండలు కలిపి తింటే ఐరన్ ఐరన్ మరియు క్యాల్షియం వస్తాయి . ప్రశాంతమైన నిద్ర అంటే పిల్లలు 6 నుంచి ఎనిమిది గంటలు విధిగా నిద్ర పోవాలి . దీనివలన బాడీ అంతా రిపేర్ అయి రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహదపడుతుంది . శారీరక శ్రమ అంటే పిల్లలు ఉదయం పూట ప్రతిరోజు ఎండలో ఒక గంట సమయాన్ని కేటాయించి వాకింగ్ , రన్నింగ్ , సైక్లింగ్ , యోగ లాంటి వ్యాయామలు చేయాలన్నారు . దీనివలన శరీరం రిలీఫ్ అయ్యి హ్యాపీ హార్మోన్స్ విడుదల అయి మానసికమైన ఆరోగ్యం మెరుగు పడుతుంది . విటమిన్ డి వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహద పడుతుంది . పరిశుభ్రత లో వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశు భ్రత లు ఉంటాయి . వ్యక్తిగత పరిశుభ్రత అంటే శరీరానికి శుభ్రంగా ఉంచుకోవడం , గోర్లు కత్తిరించుకోవడం. ఎప్పటికప్పుడు చేతులను హ్యాండ్ వాష్తో శుభ్రంగా కడుక్కోవడం వల్ల చాలా రకాల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు . పరిసరాల పరిశు భ్రత లో ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు , వేస్ట్ నీరు నిలవ లేకుండా చేయడం వల్ల దోమలు ఉండవు . దాని వలన మలేరియా , బోదకాలు , డెంగు లాంటి జబ్బులు రాకుండా ఉంటాయి . వినోదం అంటే పిల్లలను సంతోషం పరిచే సినిమాలు , టీవీలలో కార్యక్రమాలు గాని , కామెడీ దృశ్యాలు పిల్లలు చూడటం వల్ల ఆహ్లాదము సంతోషం కలిగి మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు . దీంట్లో భాగంగా పిల్లలను అప్పుడప్పుడు పార్కు మరియు టూర్లకు తీసుకుని పోవడం వలన వాళ్ల మానసిక ఆరోగ్యం మెరుగు అవుతుంది . అలాగే డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి . హాస్టల్లో ఉన్న పిల్లలకు ఎక్కువ శాతం ఎలర్జీ వస్తది కావున గజ్జి తామర రాకుండా ఉండాలంటే తడి దుస్తులు ధరించకూడదు . కావున పొడి దుస్తులు ధరించాలి . ఒకవేళ వ్యాధులు వస్తే వెంటనే చర్మవ్యాధుల డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సునీత , వైస్ ప్రిన్సిపాల్ ఏ రీనాధారిదేవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి స్వప్న లత , కే శైలజ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి మరియు టీచింగ్ స్టాఫ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

## పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం

**ఖమ్మం, మహా:** దట్టమైన పొగమంచు సమయాల్లో వాహన ప్రయాణం ప్రమాదకరమని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు నివారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు తెల్లవారుజామున సత్తుపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారని, పొగమంచు కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని స్వల్ప నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. పొగమంచు కారణంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనదారులు పాదచారులను గమనించే సామర్థ్యం గణనీయంగా తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాహనాలను వేగంగా నడపకూడదని, ముందుగా వాహన పరిస్థితిని తనిఖీ చేసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, అనుకోకుండా ఓవర్టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నివారించాలని సూచించారు.


## చొప్పకట్లపాలెం స్కూల్లో స్పెషల్ ఆఫీసర్ తనిఖీ



**బోనకల్, మహా:** మండలంలోని చొప్పకట్లపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కె విజయభాస్కర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల హాజరును పరిశీలించారు. కలెక్టర్ గారి అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ప్రోగ్రామ్ ను కూడా పరిశీలించారు. ఇక్కడ 80% నుండి 90% వరకు పిల్లలు చదువుకుంటున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ ఆఫీసర్ కు నివేదించారు. విద్యార్థులకు స్కూల్ లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. ఇక్కడ ఉన్నటువంటి 40 మంది పిల్లలకు ఈ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నట్లు తనిఖీ అధికారులు గమనించారు. తమ పిల్లలకు అందిస్తున్న తరహాలోనే పాఠశాల సిబ్బంది చాలా శ్రద్ధతో వంట చేశారని ప్రశంసించారు.

## శ్రీధర్మశాస్తకు అష్టాదశ ద్రవ్యాభిషేకం

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం మహాశివుని సన్నిధానంలో శ్రీధర్మశాస్త.. అయ్యప్ప స్వామికి అష్టాదశ (18) ద్రవ్యాలతో అయ్యప్ప మాలధారులు భక్తిశ్రద్ధలతో అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో.. పురోహితులు, గురుస్వామి అద్వైత్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక అభిషేకం అయ్యప్పల చేతుల మీదుగా నిర్వహించారు. కార్తీకమాసం ప్రారంభం నుండి ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నట్టు అర్చకులు తెలిపారు. ఈ విశేష సేవలో పాల్గొనడం తమకు అపారమైన ఆనందాన్ని కలిగిస్తోందని, స్వయంగా అయ్యప్ప స్వామికి అభిషేకం చేసే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మన్నే మధు స్వామి, కామాద్రి ప్రశాంత్ స్వామి, కన్నె, కత్తి, గంట, గద, పెరు, గురు స్వాములుతో పాటు గ్రామప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి సేవలో నిమగ్నమయ్యారు.





## తాగునీటికి సింగరేణి జిఎం సాయం

**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో బోరు బాయి మోటర్ పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో గత కొద్దిరోజులుగా విద్యార్థులు త్రాగునీరు లేక అవస్థ పడడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు లేఖ ద్వారా తమ సమస్యను సత్తుపల్లి ఏరియా సింగరేణి జి.ఎం చింతల శ్రీనివాస్ కు తెలియపరిచారు. స్పందించిన జి.ఎం సిబ్బందిని ఆదేశించి 10 వేల రూపాయల విలువ కలిగిన మోటర్, సంబంధించిన సామాగ్రిని పాఠశాలకు అందించారు. తమ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన జి.ఎం కీ కృతజ్ఞతగా సహచర సిబ్బంది, విద్యార్థులతో కలిసి జి.ఎం కార్యాలయంలో చింతల శ్రీనివాసరావు, సహకరించిన సిబ్బందిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



FOLLOW: @ANNTELUGU
4-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



- జూలూరుపాడుల మండలంలో 24 పంచాయతీల్లో 27,985 మంది ఓటర్లు
- వీరిలో పురుషులు 13682, స్త్రీలు 14303
- అత్యధికంగా పాపకొల్లులో 3025, నల్లబండబోడులో 144
- నామినేషన్ల స్వీకరణ కోసం 6 కేంద్రాలు ఏర్పాటు

# మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

**జూలూరుపాడు, మహా:** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జూలూరుపాడు మండలంలో బుధవారం ప్రారంభమయింది. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలలో 198 వార్డులకు మూడవ విడతలో డిసెంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. మండలంలో మొత్తం 27,985 మంది ఓటర్లు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పకడ్బందీ పోలింగ్ నిర్వహణ కోసం యంత్రాంగం సమాయత్తమైంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం మొత్తం ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుండెపుడి, పాపకొల్లు, జూలూరుపాడు, కాకర్ల, పడమట నర్సాపురం, కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుండెపుడి నామినేషన్ కేంద్రంలో గుండెపుడి, అనంతారం, నల్లబండబోడు, గాంధీనగర్ గ్రామ పంచాయతీలు, పాపకొల్లు నామినేషన్ కేంద్రంలో పాపకొల్లు, కొత్తూరు, బోజ్యాతండా, అన్నారుపాడు గ్రామ పంచాయతీలు, జూలూరుపాడు నామినేషన్ కేంద్రంలో జూలూరుపాడు, వెంగన్నపాలెం, వినోబానగర్, సూరారం గ్రామపంచాయతీలు, కాకర్ల నామినేషన్ కేంద్రంలో కాకర్ల, గురవాగుతండా, శంభుని గూడెం, మాచినేనిపేట గ్రామ పంచాయతీలు, పడమట నర్సాపురం నామినేషన్ కేంద్రంలో పడమట నరసాపురం, బేతాళపాడు, గుండ్లరేవు, సాయిరాం తండా గ్రామ పంచాయతీలు, కొమ్ముగూడెం నామినేషన్ కేంద్రంలో కొమ్ముగూడెం, చింతలతండా, మాచినేనిపేట తండా, కరివారిగూడెం గ్రామ పంచాయతీయలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయాల్సి ఉంది. మండల వ్యాప్తంగా తొలిరోజు నామినేషన్ కేంద్రాలలో అభ్యర్థుల హడావిడి ఆశించిన స్థాయిలో కనిపించలేదు.






## దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**నేలకొండపల్లి, మహా:** దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం తరుపున రూ.50 వేల విలువైన బ్యాటరీ త్రీ వీలర్ ను లాటరీ ద్వారా కొండలరావు.కు అందించారు.కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. జేఏసీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దివ్యాంగుల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ' పెన్షన్స్ లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు. భాస్కరావు, వేణు, నాగేశ్వరరావు, వెంకట్, ఇస్లావత్ రామారావు, వీరన్న, పిలిల నాగరాజు ఉపేందర్, పుల్లయ్య, నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీకాంత్ చారీ సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ సేవలు మరవలేనవి అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ వర్ధంతి ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్ చారీ అమరుడైయ్యారని పేర్కొన్నారు. ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానంతో గౌరవించాలని సూచించారు. ఉద్యమకారుల సమస్యల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాల ను ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ' ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు గోపగాని శంకర్రావు. రాజేందర్. జెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు, నాగమణి, యం.వెంకటేశ్వర్లు. కాకామాను మల్లికార్జున రావు,తదితరులు

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సీఈవో



కారేపల్లి, మహా: గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడో విడత పోలింగ్ జరుగుతున్న సింగరేణి మండలంలో బుధవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.
మండలంలోని నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈఓ దీక్షారైన సందర్శించి, నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. భాగ్యనగర్ తండా సీతారాంపురం కోమట్ల గూడెం నామినేషన్ కేంద్రాలను సీఈవో తనిఖీ చేసి ఎన్నికల రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. నామినేషన్ల స్వీకరణ పై అధికారులకు సూచనలు ఇచ్చారు. సీఈఓ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, కారేపల్లి ఎస్ఐ బైరు గోపి లు ఉన్నారు.

## ఎన్నికల ఖర్చులపై అవగాహన సదస్సు

**మణుగూరు, మహా:** మండల పరిధిలోని గ్రామ పంచాయతి సాధారణ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు గురువారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సదస్సు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరుగనుందన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చులను నిర్ణీత విధానాలు, పరిమితులు, పత్రాల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా నమోదు చేయాల్సి ఉన్నందున ఈ సదస్సు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయిలో నియమితులైన ప్రత్యేక అధికారులు ఎన్నికల ఖర్చుల నియమాలు, ఖర్చు పట్టికలు, పత్రాల సమర్పణ విధానంపై వివరించనున్నారన్నారు.



FOLLOW: @ANNTELUGU
4-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# 32 పంచాయతీలు.... సర్పంచ్‌లకు 161 నామినేషన్లు 300 వార్డులకు 663 నామినేషన్లు




**నేలకొండపల్లి, మహా:** మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు మూడు రోజుల పాటు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం సర్పంచ్ కు 161 నామినేషన్ లు దాఖలు చేశారు. 300 వార్డులకు గాను 663 నామినేషన్ లు దాఖలు చేశారు. మండలం లోని ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్, 8 వార్డులకు సింగిల్ నామినేషన్ లు దాఖలు చేశారు. అదే విధంగా కట్టుకాచారం లో 8 వార్డులకు గాను 7 వార్డులకు సింగిల్ నామినేషన్ లు దాఖలు చేశారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కి మొత్తం సర్పంచ్ స్థానం కు 10 నామినేషన్లు వేయగా...6 గురు జాబితాలో నిలిచారు. 14 వార్డులకు గాను అధికంగా 58 నామినేషన్ లు దాఖలయ్యాయి. పైనంపల్లి పంచాయతీ కి 10 నామినేషన్లు వేశారు.

## న్యూస్టార్ ఫౌండేషన్ వారి ఉచిత ఆరోగ్య శిబిరం




**దమ్మపేట, మహా:** మండల కేంద్రంలో ని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన న్యూస్టార్ హాస్పిటల్ , ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయబడిన శిబిరం లో అప్పడే జన్మించిన చిన్న పిల్లల నుండి 20 సం.రాల యువతీ యువకులకు ఉచితంగా ఆరోగ్య పరిక్ష లు జరిపి మందులు అందజేశారు. ఈ సందర్భంగా న్యూస్టార్ ఫౌండర్ ,డాక్టర్ సురేష్ రామాల మాట్లాడుతూ చిన్నపిల్లల తల్లిదండ్రులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. దానిలో భాగంగానే ఆహార అలవాట్లు ,శారీరక దృఢత్వం ,వయస్సుకు తగిన ఎత్తు ,బరువు లపై అవగాహన కలిగించారు. ఈ శిబిరం లో చుట్టుపక్కల ప్రాంతాల గిరిజన ప్రజలు గుర్వాయిగూడెం ,నల్లకుంట ,జమేదారు బంజర , గోపాలపురం ,దమ్మపేట , తదితర ప్రాంతాలనుడి దాదాపుగా 200 మంది హాజరయ్యారు. ముఖ్యంగా దగ్గు ,జలుబు ,ఆయాసం ,తుమ్ములు వంటి వ్యాదులపై పరిక్ష లు జరిపి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉషారాణి ,ఉపాధ్యాయ బృందం , ఫౌండేషన్ మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం రైల్వేస్టేషన్లో నాటు బాంబుల కలకలం

- నాటు బాంబును కొరికిన కుక్క
- కుక్క అక్కడికక్కడే మృతి
- విచారణ చేపట్టిన పోలీసులు
- ఆందోళనకు గురైన ప్రయాణికులు



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ఫారం పక్కన రైల్వే పట్టాలపై బుధవారం నాటు బాంబు పేలుడు ఘటన కలకలం రేపింది. ఈ బాంబును కొరికిన కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. పేలుడు సంఘటనతో రైల్వే ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. పేలుడు ఘటన పోలీసుల దృష్టికి పోవడంతో వారు వెంటనే రంగంలోకి దిగి రైల్వే స్టేషన్ ను డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అంతేకాకుండా పేలుడు దాటికి కుక్క మృతి చెందడంతో పోలీసులు సమగ్ర విచారణను సైతం చేపట్టారు. చివరిగా అది నాటు బాంబు అని తేలడంతో ఇటు ప్రయాణికులు అటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జంతు వులను వేటాడడానికి ఉపయోగించే బాంబులని తేల్చారు. గుర్తుతెలియని వ్యక్తులు నాటు బాంబులతో కూడిన సంచిని పెంటకుప్పలో పడి వేయడం వల్ల అది గమనించిన ఒక ఊర కుక్క మూటతో ఉన్న సంచిని రైల్వే పట్టాల దగ్గరకు తీసుకువచ్చి సంచిని తెరిచి అందులో ఉన్న ఒక బాంబును కొరకడంతో పేలుడు దాటికి కుక్క అక్కడికక్కడే మృతి చెందిందని అధికారులు వివరించారు. ఈ సంఘటనపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన జారీ చేశారు. అంతేకాకుండా ఈ ఘటనపై సోషల్ మీడియాలో ఎలాంటి తప్పుడు ప్రచారాలు చేయవద్దని హెచ్చరించారు. ఏది ఏమైనప్పటికీ రైల్వే పట్టాలపై బాబు పేలి కుక్క మృతి చెందిందని ప్రచారం జరగడంతో ప్రయాణికులు ప్రజలంతా ఆందోళనకు గురయ్యారు. ఎస్పీ ప్రకటనతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.

# నామినేషన్ల తొలిరోజు సర్పంచ్ 7, వార్డులకు 11 నామినేషన్లు

## కేంద్రాలను సందర్శించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఎంపీడీవో అజయ్

**జూలూరుపాడు, మహా:** గ్రామ పంచాయతీలకు మూడవ విడత ఎన్నికల్లో భాగంగా బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. మొత్తం 24 గ్రామపంచాయతీలు 198 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, కోర్టు ఆదేశాల మేరకు జూలూరుపాడు గ్రామపంచాయతీ ఎన్నిక నిలిచిపోయింది. మిగిలిన 23 గ్రామపంచాయతీలు, 188 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషన్ల స్వీకరణ కోసం జూలూరుపాడు, పడమట నర్సాపురం, కొమ్ముగూడెం, కాకర్ల, గుండెపుడి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సందర్భంగా ఎన్నికల అధికారి, ఎంపీడీవో అజయ్, జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, మండల పంచాయతీల అధికారి తులసీరామ్, సూపరింటెండెంట్ రవి సందర్శించారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ కేంద్రాల వద్ద



అన్ని ఏర్పాట్లతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలను తీసుకున్నారు. మండలంలో సర్పంచ్ స్థానాలకు ఏడు నామినేషన్లు, వార్డు మెంబర్లకు 11 నామినేషన్లు అభ్యర్థులు నుండి స్వీకరించినైనది. సర్పంచ్ స్థానాలకు గుండెపుడి నామినేషన్ కేంద్రంలో రెండు, జూలూరుపాడు నామినేషన్ కేంద్రంలో ఒకటి, కాకర్ల నామినేషన్ కేంద్రంలో రెండు, పడమట నరసాపురం నామినేషన్ కేంద్రంలో 2 నామినేషన్లు వేశారు. వార్డు మెంబర్లకు గుండెపుడిలో రెండు, పాపకొల్లులో రెండు, కాకర్లలో ఏడు నామినేషన్లు వేశారు.







## ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు



**ఖమ్మం, మహా:** మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంచాయతీ ఎన్నికల ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ కేంద్రం/ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే కొణిజెర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాలలో డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 10 వరకు, రెండవ విడత ఎన్నికలు జరిగే కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలలో డిసెంబర్ 8 నుంచి డిసెంబర్ 13 వరకు, మూడవ విడత ఎన్నికలు జరిగే ఏన్కూర్, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాలలో డిసెంబర్ 11 నుంచి డిసెంబర్ 16 వరకు సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలపై.. భగ్గుమన్న బిజెపి

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళన
- నినాదాలతో హోరెత్తిన జడ్పీ సెంటర్
- రేవంత్ చిత్రపటాన్ని ఛిద్రం చేసిన బిజెపి నాయకులు
- కార్యకర్తలకు పోలీసులు మధ్య తోపులాట
- కార్యకర్తలు అరెస్టు, పోలీస్ స్టేషన్ తరలింపు
- సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- రేవంత్ సర్కారు గద్దె దించే రోజు దగ్గరలో ఉంది
- మైనారిటీ సంతుష్టికర రాజకీయాలకు హిందూ మనోభావాలను దెబ్బతీయొద్దు
- తెలంగాణను ముస్లిం దేశంగా మార్చేందుకు రేవంత్ యత్నం
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

**ఖమ్మం, మహా:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవీ దేవతలపై, యావత్ హిందూ సమాజ మనోభావాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా నేతలు బుధవారం వీధుల్లోకి వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి అనుసరిస్తున్న అడ్డగోలు మైనారిటీ సంతుష్టికర రాజకీయాలు, హిందువులను పదేపదే అవమానిస్తున్న తీరుపై మండిపడిన బీజేపీ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్ వద్ద బుధవారం నాడు బిజెపి నాయకులు, కార్యకర్తలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జడ్పీ సెంటర్ కి చేరుకొని, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పార్టీని 'ముస్లిం పార్టీ'గా భావిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని ముస్లిం దేశంగా మార్చాలనే దృఢ సంకల్పంతో ఉన్నట్లు కనిపిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, హిందూ దేవీ దేవతలపై పదే పదే అనుచిత వ్యాఖ్యలు చేయడం రేవంత్ రెడ్డికి పరిపాటి అయిందని ధ్వజమెత్తారు. ' రేవంత్ రెడ్డి ఏ పుట్టుకకు పుట్టారని, ఎక్కడ జన్మించారని ప్రశ్నించిన నేతలు, తన జన్మ గురించి ఒకసారి ప్రశ్నించుకోవాలని హితవు పలికారు. "నువ్వు ఏం పుట్టక పుట్టావో ఒకసారి నిన్ను మేము ప్రశ్నిస్తున్నామంటూ" సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ మనోభావాలను దెబ్బతీసే అధికారం ఆయనకు ఎక్కడిదని నిలదీశారు. "హిందువులను అవమానిస్తే సహించేది లేదన్నారు. తాగుబోతులకు ఒక దేవుడుంటాడు, మాంసం తినే వారికి ఒక దేవుడుంటాడు, పెళ్లికానోళ్లకు ఒక దేవుడుంటాడు, పెళ్లయినోళ్లకు ఒక దేవుడుంటాడు' అని చేసిన వ్యాఖ్యలపై వారు మండిపడ్డారు సనాతన ధర్మం ప్రకృతిని ఆరాధించమని, కనపడ్డ చెట్టుకు, పుట్టకు, రాయికి కూడా మొక్కుతామని, ప్రతి దానిలోనూ మనకు ఉపయోగపడే ప్రకృతిని ఆరాధిస్తామని వివరించారు. ఇటువంటి సనాతన ధర్మానికి సంబంధించిన భారతదేశంలో పుట్టిన రేవంత్ రెడ్డి ప్రతిసారీ మైనారిటీ సంతుష్టికర రాజకీయాల కోసం హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దె దించే రోజు దగ్గర్లోనే ఉంది. యావత్ హిందూ సమాజం మొత్తం ముఖ్యమంత్రిపై, ప్రభుత్వంపై తిరగబడే






రోజు త్వరలోనే వస్తుందని" బీజేపీ నేతలు గట్టిగా హెచ్చరించారు. ఇప్పటికైనా బేషరతుగా హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఇంకొక్కసారి నువ్వు హిందూ దేవీ దేవతలపై మాట్లాడే సాహసం కూడా చేయొద్దని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా తరపున హెచ్చరిక జారీ చేశారు. ఇది రేవంత్ రెడ్డికి ఆఖరి అవకాశం అని కూడా బీజేపీ నేతలు స్పష్టం చేశారు. హిందువులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, నిరసనకారులు రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని నేలపై వేసి చిద్రం చేశారు. బిజెపి నేతలు ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు పెద్ద ఎత్తున అక్కడ చేరుకొని ఆందోళన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, బిజెపి నేతలకు, కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నిరసన ఆందోళన కార్యక్రమం తీవ్రం కావడంతో పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మందార సుబ్బారావు , అల్లిక అంజయ్య, వీరెల్లి రాజేషు, రవి రాథోడ్ ,ఆర్ వి ఎస్ యాదవ్, దొడ్డ అరుణ ,రజనీరెడ్డి ,మంద సరస్వతి, అనిత, మణి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

**మణుగూరు, మహా :** మణుగూరు మండలంలో 14 పంచాయతీలలో జరగబోయే స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని సహాయ జిల్లా ఎన్నికల అధికారి, మణుగూరు ఎంపిడి తేళ్లూరి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండలంలోని కిన్నెర కళ్యాణ మండపంలో ఎన్నికల ప్రీసైడింగ్ అధికారులకు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వ వాంచారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని, ఓటర్లకు ఎటువంటి సౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అభ్యర్ధులతో పాటు వారి ఏజెంట్లు కూడా పాల్గొంటారన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పల్నాటి వెంకటేశ్వరరావు, ఎంఈఓ స్వర్ణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి పదవికి మంగ్యా నాయక్ నామినేషన్



కారేపల్లి, మహా:స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను బుధవారం అధికారులు ప్రారంభించారు. ఈ క్రమంలో సింగరేణి మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోతు మంగ్య నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కేంద్రం వెలుపల ఆయన మాట్లాడుతూ కొత్త కమలాపురం ఓటర్ల ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలవనున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మంగ్యా నాయక్ వెంట మాజీ సర్పంచ్ పద్మ, నాగేశ్వరరావు,వీరు,జీవన్, రమేష్,నవీన్, శ్రీను,శివాజీ,తిరుపతి, హనుమంతు, అనూష, వంశీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## మూడు పంచాయతీలు ఏకగ్రీవం







**పినపాక,మహా:** మండలంలోని జగ్గారం, పాతరెడ్డి పాలెం, కిష్టాపురం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా ఖరారయ్యాయి. జగ్గారం గ్రామపంచాయతీలో గొగ్గల సుహాసిని ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ గ్రామంలోని 8 వార్డులు మొత్తం ఏకగ్రీవం అయ్యాయి. పాతరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో సాగబోయిన నాగ కుమారి సర్పంచ్‌గా ఏకగ్రీవం అయ్యారు. గ్రామంలోని 6 వార్డులు ఏకగ్రీవం కాగా, 1వ వార్డు మరియు 4వ వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. కిష్టాపురం గ్రామంలో కారం పాపారావు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని 6 వార్డులు కూడా ఏకగ్రీవం అయ్యాయి. గెలుపు సర్టిఫికెట్‌ను ఎన్నికల అధికారులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ ఏకగ్రీవంగా గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రాణాలు తీసిన అతివేగం

- సత్తుపల్లి ఖమ్మం రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం
- ముగ్గురు యువకుల మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేపడుతున్న ఏ.సీ.పి వసుంధర







**సత్తుపల్లి, డిసెంబర్ 3: మహా:** మితిమించిన కారు వేగం ముగ్గురు యువకుల ప్రాణం మింగేసింది. మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. స్నేహితులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ గ్రామం వైపు నుండి సత్తుపల్లి వస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగింది. బుధవారం ఉదయం సుమారు 5:00 గంటల సమయంలో టీజీ 04 ఏ 4744 టాటా ఆల్ట్రోజ్ కారు అతివేగంగా అంబేద్కర్ కాలనీ సమీపంలో డివైడర్ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో సత్తుపల్లి జవహర్ నగర్ కు చెందిన సిద్దేశి. జాయ్ (18సం") తండ్రి: శ్రీనివాసరావు, కొమ్మేపల్లి కాలనీకి చెందిన మర్సకట్ల శశి (12సం") తండ్రి: రాజా బాబు, చండ్రుగొండ గ్రామానికి చెందిన సాజిత్ (21సం") తండ్రి: అస్గర్ లు ఘటన స్థలంలోనే మృతి చెందగా, భద్రాద్రి కొత్తగూడెం అన్నపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్ళూరి అజయ్ ( 21సం"), షేక్ ఇమ్రాన్ (20 సం") కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో క్షతగాత్రులను సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహాతో మెరుగైన వైద్యానికి ఖమ్మం తరలించారు. తల్లిదండ్రులకు తెలియకుండా మైనర్ బాలుడు కార్ తీసి సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఎందుకు ప్రయాణించవలసి వచ్చింది. వేరు వేరు గ్రామాలకు చెందిన స్నేహితులు ఎక్కడ కలిశారు. ఘటనకు కారణం అతివేగమా ఏదైనా జరిగి ఉండవచ్చా అనే విషయంపై కల్లూరు ఏసిపి వసుంధర కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



సిద్దేసి జాయ్ (18సం) ఫైల్ ఫోటో



మర్సకట్ల శశివర్ధన్ (12 సం") ఫైల్ ఫోటో..

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి: సీఐ వెంకటేశ్వరరావు

**పినపాక,మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఎటువంటి సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరగేందుకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని సీఐ వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో డీఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సురేష్‌తో కలిసి ఆయన ప్రజలకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొడవలు, దాడులు, అల్లర్లు జరగకుండా ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కును భయభ్రాంతులకు లోను కాకుండా నిర్భయంగా వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీల కోసం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు





మహా పత్రిక
ANN తెలుగు

# రేవంత్ సుడిగాలి విఫలం

- ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై బిఆర్ఎస్ మండిపాటు
- చిన్నారులను అస్త్రంగా వాడుకున్నారు
- మన్మోహన్ సింగ్ పేరును ప్రచార సాధనంగా వాడటం దారుణం
- సీఎం రేవంత్ పర్యటన ప్రచార సభే
- కొత్తగూడెం సభపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శలు




**ఖమ్మం, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం జిల్లా పర్యటన, అక్కడ జరిగిన బహిరంగ సభపై ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామీణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న సుడిగాలి పర్యటనలు ప్రజల్లో ఏమాత్రం ఆదరణ పొందడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కొత్తగూడెం సభ పూర్తిగా విఫలమైందని, అయితే దాన్ని విజయవంతం అని చూపించడానికి ప్రభుత్వ వ్యవస్థను దుర్వినియోగం చేసేంతవరకు కాంగ్రెస్ నాయకత్వం దిగజారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.సభకు ప్రజలు రాకపోవడంతో, గురుకుల పాఠశాలల చిన్నారులను, విద్యార్థులను బలవంతంగా తరలించి, వారిని గంటల తరబడి కూర్చోబెట్టి కనీసం తాగునీళ్లు కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని మధుసూదన్ గారు పేర్కొన్నారు. మీడియాలో వెలుగులోకి వచ్చిన చిన్నారుల బాధాకరమైన వీడియోలు చూస్తే, రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను ఉపయోగించడం ఎంత దారుణమో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకుంటారని ఆయన అన్నారు.

## మన్మోహన్ సింగ్ పేరు అవమానం

యూనివర్సిటీకి డా. మన్మోహన్ సింగ్ గారి పేరు పెట్టడాన్ని బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తున్నప్పటికీ, ఆ మహానుభావుడి సేవలకు అవగాహన లేకుండా ఆయన పేరును ఎన్నికల ప్రచార సాధనంగా మార్చడానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం తీవ్రంగా తప్పుబట్టదగ్గదని మధుసూదన్ తెలిపారు. దేశ ప్రగతికి అద్భుతమైన ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన మన్మోహన్ సింగ్ గొప్పతనం గురించి ఒక్క మాట కూడా చెప్పలేని ముఖ్యమంత్రి స్థాయి నాయకుడితో ప్రజల భవిష్యత్తు ఎలా సురక్షితం అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమం యూనివర్సిటీ



ప్రారంభోత్సవం కాదని, కేవలం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన

గ్రామపంచాయతీ ఎన్నికల ముందు జిల్లాల పర్యటన పేరుతో రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న బహిరంగ సభలు ఎన్నికల నియమావళికి వ్యతిరేకమని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేయాలని స్వయంగా ముఖ్యమంత్రి పిలుపునివ్వడం ఎప్పుడూ లేని దుష్ట సంప్రదాయమని ఆయన విమర్శించారు. ప్రజలు రాకపోవడంతో మహిళలను, పిల్లలను, గురుకుల విద్యార్థులను రప్పించి సభ నిండినట్టు చూపించడం ప్రజాస్వామ్యానికి అవమానం అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో సీఎం పర్యటనల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు బహిరంగంగా మద్దతు కోరుతున్నా, ఎన్నికల సంఘం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది అని మధుసూదన్ తెలిపారు. “దున్నపోతుపై వడగళ్ల వాన కురిసినట్లు ఈసీ వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి చర్యలు తీసుకోవాలి” అని ఆయన పిలుపునిచ్చారు.

## మంత్రుల మధ్య అంతర్గత పోటీ

కొత్తగూడెం పర్యటనలో సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గౌరవాన్ని దెబ్బతీయడానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రయత్నాలు కాంగ్రెస్ అంతర్గత బంధుత్వాన్ని బట్టబయలు చేశాయని మధుసూదన్ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## మోసాలపై విజయోత్సవాలా?

**విజయోత్సవాల పేరిట నిర్వహిస్తున్న పర్యటనల అసలు ఉద్దేశ్యం ఏమిటో రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకున్న రైతుల బాధను మరచి విజయోత్సవాలు చేయడమా? తెలంగాణ ఆడపడుచులకు తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసినందుకా? తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు ?2500 ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడానికా? యాదవ, ముదిరాజు సంఘాల సంక్షేమ పథకాలను నిలిపివేసినందుకా? యువతకు స్కూటీలు, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి వంచించినందుకా? ఈ విషయాలపై ప్రజలకు స్పష్టంగా చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్లు కర్నాటికి కృష్ణ, మక్బుల్, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.**

# భారీ జన సందోహం నడుమ గుర్రం శ్రీను నామినేషన్

## హాజరైన కాంగ్రెస్ నేత మట్టా దయానంద్



**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని పినపాక గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుర్రం శ్రీనివాసరావు బుధవారం భారీ జన సందోహం నడుమ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామస్తులు అందరి నడుమ భారీ ర్యాలీ నిర్వహించి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. గుర్రం శ్రీనివాసరావు గ్రామస్తులందరితో ఉంటూ కలిసి ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందే విధంగా చూసుకుంటారు. ఈ నేపథ్యంలో జనరల్ కేటాయించడంతో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుక చౌదరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు అనుచరులుగా ఉన్నారు. ఎన్నికల్లో ఆయన గెలుపొంది ప్రజలకు సేవ చేయాలని గ్రామస్తులు అందరితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బోనస్ ఎర

## దేశినేనిపాలెం చెక్‌పోస్ట్ వద్ద భారీ అక్రమ ధాన్యం రవాణా పట్టివేత

## రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాల దుర్వినియోగానికి అడ్డుకట్ట

**ఖమ్మం, మహా:** తెలంగాణ ప్రభుత్వం సన్న రకం వడ్లకు (వరి ధాన్యానికి) రైతులకు అందిస్తున్న అదనపు బోనస్ (ప్రోత్సాహక బహుమతి) పథకాన్ని అక్రమార్కులు దుర్వినియోగం చేస్తున్న ఘటన ఇది. ఖమ్మం జిల్లా, మధిర మండలం పరిధిలోని దేశినేనిపాలెం వ్యవసాయ చెక్‌పోస్ట్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అనుమతులు లేకుండా, భారీ మొత్తంలో ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఒక లారీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.




### అక్రమ రవాణా వ్యూహం

తెలంగాణలో సన్న వడ్లకు బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వమే బోనస్‌తో సహా అధిక మద్దతు ధర చెల్లిస్తోంది. దీన్ని ఆసరాగా తీసుకుని, కొందరు వ్యాపారులు తక్కువ ధరకు ధాన్యం లభ్యమయ్యే ఇతర రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్) నుండి కొనుగోలు చేసి, ఇక్కడ స్థానిక రైతుల మాదిరిగా విక్రయించి ప్రభుత్వ పథకం ద్వారా వచ్చే ప్రోత్సాహక లబ్ధిని అక్రమంగా పొందాలని ప్రయత్నించారు. ఈ చర్య రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగించడమే కాకుండా, నిజమైన తెలంగాణ రైతులకు దక్కాల్సిన ప్రయోజనాలను దెబ్బతీస్తుంది.

### అధికారుల ఉమ్మడి కార్యాచరణ

చెక్‌పోస్ట్ వద్ద విధి నిర్వహణలో ఉన్న వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) మరియు రెవెన్యూ అధికారులు సంయుక్త తనిఖీలలో ఈ అక్రమ రవాణాను గుర్తించారు. వెంటనే అప్రమత్తమై, ఇద్దరు స్థానిక పంచుల సమక్షంలో లారీ, ధాన్యం నిల్వపై పంచనామా నిర్వహించారు. పక్కా ఆధారాలతో కూడిన ఫిర్యాదును మధిర పోలీసులకు అందించారు.

### పోలీసుల కఠిన చర్యలు

అధికారుల ఫిర్యాదు మేరకు మధిర టౌన్ ఎస్‌హెచ్‌ఓ డి.రమేష్ మరియు ఏస్ ఐ మీ.కిషోర్ కుమార్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. అక్రమ రవాణా చట్టాల కింద కేసు నమోదు చేయడంతో పాటు, అక్రమ ధాన్యం లోడుతో సహా లారీని సీజ్ చేసి, లారీ డ్రైవర్, యజమాని మరియు అక్రమానికి పాల్పడిన వ్యాపారుల పాత్రపై దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ పట్టివేతతో, సరిహద్దుల వద్ద నిఘా కఠినతరం చేశామని, ప్రభుత్వ పథకాల దుర్వినియోగాన్ని ఏ మాత్రం సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ కఠిన చర్యలు అక్రమార్కులకు ఒక బలమైన హెచ్చరిక పంపినట్లైంది.

# ఇక ఎన్నికల సమరమే

**మణుగూరు, మహా :** మండలంలోని 14 గ్రామపం చాయితీల ఎన్నికల సంబంధించి సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థుల స్థానాలు ఉపసంహరణ ముగిసింది. పలువురు తమ నామినె షన్లను ఉపసంహరించుకోగా 14 గ్రామపంచాయితీల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను బుధవారం ఎన్నికల అధికారులు వెల్లడించారు.



బుగ్గ గ్రామపంచాయితీలోని 2, 3 వార్డులు, విప్పలసింగారం 4, 5, 6, 7, 10వ వార్డులు, పగిడేరు పంచాయతీలో ఒకటి, తోగ్గూడెం ఏడోవ వార్డులు కలిపి మొత్తం తొమ్మిది వార్డులు ఎకగ్రీవమయ్యాయి. 14 పంచాయితీలకు 42మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సర్పంచ్, వార్డ్ అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించగా... కాగా మండలంలో ప్రధానంగా సమితి సింగారం పంచాయతీలో ఐదుగురు అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీ పడుతుండగా.. పగిడేరు పీర్లపురం పంచాయతీలలో నలుగురు అభ్యర్థుల చొప్పున పోటీలో ఉన్నారు. సమత సింగారం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ సర్పంచ్ బచ్చుల భారతి పోటీలో ఉంది.

## ఖమ్మం జిల్లాలో ఏకగ్రీవాల పండుగ

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలోని పల్లె ప్రాంతాల్లో సామాజిక ఐకమత్యం, సమన్వయం నూతన శిఖరాలను అధిరోహించాయి. జిల్లాలోని ఆరు మండలాలకు చెందిన ఏకంగా 19 గ్రామ పంచాయతీలలో ప్రజలు ఏకగ్రీవంగా తమ పాలకవర్గాలను ఎన్నుకున్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటింగ్‌కు బదులుగా, పరస్పర చర్చల ద్వారా ఈ నిర్ణయం తీసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ ఏకగ్రీవ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు, ఆయా గ్రామ పంచాయతీలలోని మొత్తం వార్డు సభ్యులను సైతం ఏకగ్రీవంగా ఎంచుకోవడం ఈ విజయానికి మరింత వన్నె తెచ్చింది. ఎన్నికల ఖర్చు, సమయం ఆదా అవుతాయని, భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి పాలకవర్గం పూర్తి ఏకాభిప్రాయంతో పనిచేయడానికి ఈ ఏకగ్రీవం దోహదపడుతుందని గ్రామస్థులు బలంగా నమ్ముతున్నారు. ఖమ్మం జిల్లాలోని పలు మండలాల ప్రజలు ఈ పంచాయతీ ఎన్నికల్లో తాము తీసుకున్న నిర్ణయం ద్వారా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి దిశగా అడుగులు వేశారు. ఎన్నికల పోరులో జరిగే అనవసర వైషమ్యాలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో పాలకవర్గాల ఎంపిక జరిగింది. ఈ ఏకగ్రీవ ప్రక్రియలో బోనకల్, చింతకాని, మధిర, వైరా, రఘునాథపాలెం మరియు ఎర్రుపాలెం మండలాల్లోని పలు గ్రామాలు పాలుపంచుకున్నాయి.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండలం. సారపాక గ్రామంలో జనం నీరాజనాలు పడుతూ.... శివరాం నాయక్ కి అండ దండలు అందిస్తూ ఉన్నారు. గూగులోత్ శివరాం నాయక్ ప్రచార పర్వం అంచనాలకు మించి సాగుతుంది. సారపాక సర్పంచ్ అభ్యర్థిగా తాను నడిచే దారి..... రహదారి అంటూ.... మాట మీద నిలబడతానంటూ హామీలు ఇస్తూ ఆయన ప్రచారం కొనసాగుతున్న పరిస్థితి. పాయం వెంకటేశ్వర్లు గారి రామబాణం లాగా ప్రచారంలో దూసుకుపోతున్న నాయక్. ఎమ్మెల్యే పాయం గారి ఆదేశాల మేరకు ఆయనకు తగ్గట్లు గా ప్రచారాన్ని కొనసాగిస్తున్న యువకిశోరం.



## నాగినేనిప్రోలురెడ్డిపాలెంలో త్రిముఖ పోటీ

**బూర్గంపహాడ్ మహా:** నాగినేనిప్రోలురెడ్డిపాలెంలో గ్రామ పంచాయితీలో నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారం తో ముగియడంతో సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన పూజారి రజిత, బానోత్ సరోజ, బానోత్ రాజీలు పోటీలో ఉంటున్నారని తేలడంతో త్రిముఖ పోటీ తప్పదని తెలిపోయింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పూజారి రజితను ప్రకటించడంతో ఇప్పటికే గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బానోత్ సరోజ గతంలో ఒక సారి సర్పంచ్ గా పని చేసిన అనుభవంతో ప్రచారం ముమ్మరం చేశారు. అదే విధంగా బూసిరెడ్డి శంకర్ రెడ్డి అభ్యర్థిగా బరిలోకి దిగిన బానోత్ రాజీ కూడా ప్రచారం ప్రారంభించారు. ఈమెకు గ్రామంలోనే మరొక వర్గం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.కాగ ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న ఎన్నికల్లో గ్రామ ఓటర్లు గెలుపును నిర్ణయించనున్నారు.

## టేకులపల్లిలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం (వరల్డ్ డిజేబుల్డ్ డే) సందర్భంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలలో ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు బహుమతులు అందజేసి విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులను ఆయాలను ఘనంగా సన్మానించడం జరిగింది. టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి(ఎంఈఓ) అజ్మీర జగన్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రతి ఒక్కరు ఆదరించి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని వారికి తోడ్పాటు ఇచ్చి వారికి సమాజంలో సమాన గౌరవంతో ముందుకు తీసుకెళ్లే విధంగా సహకరించాలని సూచించారు.



## సింగరేణి మండలంలో 45 నామినేషన్లు

**కారేపల్లి, మహా:** సింగరేణి మండలలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 45 నామినేషన్లు దాఖలైనట్లు సింగరేణి ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. సర్పంచ్ స్థానానికి 11 నామినేషన్లు, వార్డు లకు 34 నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.



## భద్రచలానికి కాలినడకన అయ్యప్ప స్వాములు

**పినపాక, మహా:** కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు అయ్యప్ప స్వాములు కాలినడకన బుధవారం భద్రాచలం బయలుదేరారు.వారి పాదయాత్ర పినపాక మండల కేంద్రానికి చేరుకోగా రవి డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని బూర రవి కుమార్ స్వామి స్వాగతం పలికి వాటర్ బాటిల్లు అందజేసి,కనుక అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వాములుగోసంగి సతీష్,మిట్టపల్లి సతీష్,కొమరం సాంబశివరావు లు పాల్గొన్నారు.

